# OVERALL REVIEW 2

## Lesson 62

### పేదవాళ్ళు

ఒక గ్రామంలో వైద్య సౌకర్యాలు అంతగా లేకపోవటం వల్ల అక్కడివారు ఎంతో ఇబ్బంది పడుతూ ఉండేవారు. ఒక సారి ఒక సన్యాసి ఆ గ్రామానికి వచ్చి అక్కడివారి పరిస్థితి చూసి బాధపడి ఒక వైద్యశాల కట్టించాడు. బీదలకు సాయపడే ఉద్దేశంతో తన శిష్యులను ఉంచి అక్కడ ఉచితంగా వైద్యం చేసే ఏర్పాట్లు చేసి వెళ్ళిపోయాడు.

ఆ వైద్యశాల ఆ గ్రామస్థులకే కాక ఇరుగు-పొరుగు ఊళ్ళలో వారికి కూడా ఉపయోగపడ సాగింది. బాగా డబ్బు ఉన్నవారు కూడా తమ వ్యాధులకు అక్కడి ఉచిత వైద్యం కోసం రావటంతో వైద్యశాలను నడుపుతున్న ఆ

### THE POOR PEOPLE

As there were no adequate medical facilities in a village, the people there used to suffer a lot. One *Sanyasi* visited that place and on seeing their suffierings felt sad and got a hospital built for them. He left his disciples there in the hospital with an intention to help the poor with free medical aid.

The hospital could be useful not only to the people of that village alone, but also to the people of neighbouring villages. The disciples of the *Sanyasi* could not find a way out as the

సన్యాసి శిష్యులకు ఏం చెయ్యాలో తోచలేదు.

rich were also seeking the free medical aid from there.

మళ్ళీ కొన్నాళ్ళకు ఆ సన్యాసి ఆ గ్రామానికి వచ్చాడు. వైద్యశాల నడుపుతున్న ఆయన శిష్యులు ధనవంతులు కూడా ఉచిత వైద్యం కోసం ఎగబడుతున్నారని ఆయనకు చెప్పి, అందుకు తాము ఏం చెయ్యాలని అడిగారు.

The *Sanyasi* visited that village after sometime. His disciples running the hospital reported to him that the rich were also seeking free medical aid, and asked him what they could do under the circumstances.

సన్యాసి నవ్వి ''మన వైద్యశాల బీదలకు సాయపడాలని మన ఉద్దేశం. అది తెలిసి కూడా ఇక్కడి వైద్యం కోసం ధనవంతులు వస్తే మనం ఏం చెయ్యాలి? వారికీ వైద్యం చెయ్యాల్సిందే! యాచించేవాడు ఎవడైనా పేదవాడే'' అన్నాడు.

The *Sanyasi* laughed and said, "Our aim is that our hospital should serve the poor. Knowing this, if the rich also come for free medical aid what can we do? We have to serve them too. Whosoever begs is a poor person.

పి. ఎస్. గోపాలకృష్ణ
(*చందమామ*, జూలై 1976)

P. S. Gopalakrishna
(*Chandamama*, July 1976.)

## EXERCISES

**a.** Give the colloquial forms of the following.

| | |
|---|---|
| చెయ్యవలసిందే | కావలసిందే |
| రావలసిందే | ఉండవలసిందే |

**b**. Write the equivalent Telugu forms of the following.

| | |
|---|---|
| 1. డబ్బున్నవాళ్ళు | 4. సాయపడ్డాడు |
| 2. బీదవాడు | 5. ఇబ్బంది పడటం |
| 3. వైద్యశాల | 6. కొన్ని రోజులు |

**c**. Fill up the blanks with the reflexive pronouns and their oblique bases.

1. శర్మ ................. పుస్తకం కనిపించటంలేదని చెప్పాడు.
2. శారదా సుశీలా ................ కంటె బాగా పాడగలవాళ్ళు లేరనుకుంటున్నారు.
3. వాడు ........... ఒక గొప్పవాణ్ణి అనుకుంటున్నాడు.
4. కమలా రవీ ............. మంచివాళ్ళం అనుకోటంలేదా?

**d**. Rewrite the following sentences as shown in the model.

**Model** జనం రావటం మొదలుపెట్టారు.
జనం రాసాగారు.

1. ఆయన మాట్లాడుతుంటే జనం అరవటం మొదలుపెట్టారు.
2. వర్షం కురవటం మొదలుపెట్టింది.
3. జనం నడిచిపోవటం మొదలుపెట్టారు.

**e**. Combine the following pairs of sentences as shown in the model.

**Model** ఆ వైద్యశాల ఆ గ్రామస్థులకు ఉపయోగపడసాగింది.
అంతే కాదు; ఇరుగు-పొరుగు ఊళ్ళలోవారికి కూడా.
ఆ వైద్యశాల ఆ గ్రామస్థులకే కాకుండా ఇరుగు-పొరుగు ఊళ్ళలోవారికి కూడా ఉపయోగపడసాగింది.

1. సుబ్బారావు బ్యాంకు నించి డబ్బు అప్పు తీసుకున్నాడు.
   అంతే కాదు; ఊళ్ళోవాళందరి దగ్గర కూడా!
2. పద్మ మాష్టరుగారితో పోట్లాడింది.
   అంతే కాదు; క్లాసులోనించి బైటికి వెళ్ళిపోయింది.
3. ఆ సన్యాసి ఒక వైద్యశాల కట్టించాడు.
   అంతే కాదు; అందులో ఉచితంగా వైద్యం చేసే ఏర్పాట్లు కూడా చేశాడు.

**f**. Combine the following pairs of sentences using the అటం forms of the verb as shown in the model.

**Model** (అ) నేను ఎక్కువ మాట్లాడాను. అందువల్ల శర్మకు కోపం వచ్చింది.
నేను ఎక్కువగా మాట్లాడటం వల్ల శర్మకు కోపం వచ్చింది.

1. నేను ఎక్కువ నడిచాను. అందువల్ల కాళ్ళు నెప్పిగా ఉన్నాయి.
2. వైదేహికి మంచి మార్కులు వచ్చాయి. అందువల్ల ఆమెను సెలక్టుచేశారు.
3. శర్మ అక్కడే ఉన్నాడు. అందువల్ల అన్నీ జాగ్రత్తగా ఉన్నాయి.
4. లత పరీక్షలో పాసయింది. అందువల్ల ఆమెను ఇంటర్వ్యూకు పిలిచారు.
5. పాప బాగా నిద్రపోయింది. అందువల్ల ఏడవటం లేదు.

**f**. Combine the following pairs of sentences using the అకపోవటం forms of the verb as shown in the model.

**Model** (అ) గిరి వెంటనే రాలేదు. అందువల్ల టిక్కెట్టు అందలేదు.
గిరి వెంటనే రాకపోవటం వల్ల టిక్కెట్టు అందలేదు.

1. ఆమె నేను చెప్పినమాట వినలేదు. అందువల్ల ఆమెకు నష్టం జరిగింది.
2. రవి ఇంట్లో లేడు. అందువల్ల నేను అతనితో మాట్లాడలేకపోయాను.
3. రవి చెప్పిన పని కాలేదు. అందువల్ల అతనికి కోపం వచ్చింది.
4. సుశీల ఆ పుస్తకం తేలేదు. అందువల్ల మళ్ళీ ఇంటికి పోవాల్సొచ్చింది.
5. అతను రాత్రి నిద్ర పోలేదు. అందువల్ల అతని కళ్ళు ఎర్రగా ఉన్నాయి.

**g**. Answer the following questions based upon the text of the lesson.

1. సన్యాసి ఆ గ్రామస్థుల పరిస్థితి చూసి బాధపడటానికి కారణం ఏమిటి?
2. ఆ సన్యాసి శిష్యుల పని ఏమిటి?
3. ఆ సన్యాసి శిష్యులకు వచ్చిన ఇబ్బంది ఏమిటి?
4. ఆ వైద్యశాలను కట్టించటంలో సన్యాసి ఉద్దేశం ఏమిటి?
5. ధనవంతులను పేదవాళ్ళు అనవచ్చా?

**h**. Rewrite the text of the lesson splitting bigger sentences into smaller ones wherever possible.

**Model** ఒక గ్రామంలో వైద్య సౌకర్యాలు లేకపోవటం వల్ల అక్కడివారు ఎంతో ఇబ్బంది పడుతూ ఉండేవారు.
ఒక గ్రామంలో వైద్య సౌకర్యాలు లేవు.
అందువల్ల అక్కడివారు ఎంతో ఇబ్బంది పడుతూ ఉండేవారు.

## VOCABULARY

| | |
|---|---|
| పేద | poor (adj.); a poor person; బీద |
| గ్రామం | self (adj.) |
| వైద్యం | medical treatment |
| సౌకర్యం | facility |
| ఇబ్బందిపడు | to struggle; to face difficulties; కష్టపడు |
| సన్యాసి | a monk; a *sanyasi* |
| బాధపడు | to feel sorry |
| వైద్యశాల | hospital; ఆస్పత్రి |
| బీద | poor (adj.); a poor person; పేద |
| సాయపడు | to be helpful; to help సహాయంచెయ్యి |
| ఉద్దేశం | aim |
| శిష్యుడు | disciple (masc.) |
| గ్రామస్థులు | villagers |
| ఇరుగు-పొరుగు | neighbouring |
| ఉపయోగపడు | be useful |
| తమ$_2$ | of their own |
| వ్యాధి | disease |
| నడుపు | to run (v.tr.) |
| కొన్నాళ్ళు | few days (కొన్ని+నాళ్ళు); కొన్ని రోజులు |
| ధనవంతులు | rich people |
| ఎగబడు | crave; crowd for |
| తాము | themselves |
| యాచించు | to beg |